31వ వసంతంలోకి
చురకలు
కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్లా
శనివారం,అక్టోబర్ 31 , 2026 పేజీలు : 8

అన్ని వర్గాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

- 235 కోట్లతో 400 పడకల ఆసుపత్రి నిర్మిస్తున్నాం
- జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్‌కుమార్

చురకలు ప్రతినిధి, జగిత్యాల, అక్టోబర్ 30 : అన్ని వర్గాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయమని, జిల్లా కేంద్రంలో 235 కోట్లతో 400 పడకల ఆసుపత్రి నిర్మిస్తున్నామని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ తెలిపారు. శుక్రవారం జగిత్యాల పట్టణంలో తీన్ ఖని వద్ద 75 లక్షలతో చేపట్టనున్న ఉర్దూ ఘర్ నిర్మాణానికి శంకుస్థాపన చేసి, 63 మంది లబ్ధిదారులకు షాదీ ముబారక్ పథకం కింద 63 లక్షల విలువగల చెక్కులను మున్సిపల్ చైర్మన్ సమీండ్ల వాణి శ్రీనివాస్ తో కలిసి లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ -మిగతా 2లో

లక్ష్మీ నరసింహ స్వామిని
దర్శించుకున్న మంత్రి

చురకలు భూపాలపల్లి జిల్లా ప్రతినిధి కమాన్ పూర్ అక్టోబర్ 30 : రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు శుక్రవారం భూపాల్ పల్లి జిల్లా రేగొండ మండలంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కోటంచ శ్రీ లక్ష్మీనర సింహ స్వామి ఆలయాన్ని సందర్శించి స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ఆలయానికి చేరుకున్న మంత్రికి అర్చకులు, అధికారులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అర్చకులు వేదమంత్రోచ్చారణల మధ్య మంత్రికి వేదాశీర్వచనం అందించారు. తీర్థప్రసాదాలతో పాటు శేషవస్త్రాన్ని బహూకరించి, స్వామివారి చిత్రపటాన్ని అందజేసి ఆశీర్వదించారు. అనంతరం ఆలయ పరిసరాల్లో నూతనంగా నిర్మిస్తు న్న షాపింగ్ కాంప్లెక్స్‌ను మంత్రి పరిశీలించారు. నిర్మాణ పనుల పురోగతి, నిర్వహణ, భక్తులకు కల్పిస్తున్న సౌకర్యా లపై అధికారులను అడిగి వివరాలు తెలు సుకున్నారు. ఆలయానికి వచ్చే భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని, ఎలాంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని -మిగతా 2లో

విద్యార్థుల హాజరు శాతంలో పెరుగుదల

- ఈ నెలాఖరులోగా అన్ని మండలాలకు విస్తరణ

చురకలు ప్రతినిధి కరీంనగర్, అక్టోబర్ 30 : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల ఆరోగ్యం, విద్యా ప్రమాణాల మెరుగుదల మరియు పాఠశాలల్లో విద్యార్థుల హాజరు శాతాన్ని పెంపొందించాలనే లక్ష్యంతో ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న అల్పాహార పథకం కరీంనగర్ జిల్లాలో విజయవంతంగా కొనసాగుతోంది.కరీంనగర్‌లోని ఏఎంసీ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కేంద్రీకృత వంటశాలను రాష్ట్ర రవాణా శాఖ గౌరవ మంత్రి శ్రీ పొన్నం ప్రభాకర్ గారు ప్రారంభించారు. అప్పటి నుంచి హరే కృష్ణ మూవ్‌మెంట్ ఆధ్వర్యంలో ఈ కేంద్రీకృత వంటశాల ద్వారా అల్పాహారాన్ని సిద్ధం చేసి పాఠశాలలకు పంపిణీ చేస్తున్నారు. సెప్టెంబర్ 16వ తేదీన ప్రారంభమైన ఈ పథకం ప్రస్తుతం జిల్లాలోని ఏడు మండలాల్లో ఉన్న ప్రభుత్వ, స్థానిక సంస్థల మరియు మోడల్ పాఠశాలల్లో విజయవంతంగా అమలవుతోంది. ఈ పథకం అమలులోకి వచ్చినప్పటి నుంచి విద్యార్థుల హాజరు శాతంలో మెరుగుదల కనిపిస్తోంది. ఉదయం వేళల్లో విద్యార్థులకు అల్పాహారం అందించడం వల్ల వారు ఉత్సాహంగా పాఠశాలలకు హాజరుకావడానికి, తరగతి గదుల్లో ఏకాగ్రతతో విద్యను అభ్యసించడానికి అనుకూల వాతావరణం ఏర్పడుతోంది.విద్యార్థుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యతనిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం అల్పాహార పథకం అమలుపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోంది. ఆహార పదార్థాల నాణ్యత, పోషక విలువలు, పరిశుభ్రత, సురక్షితమైన ఆహార తయారీ మరియు సమయానికి పాఠశాలలకు అల్పాహారం చేరవేయడం వంటి అంశాలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారు. కేంద్రీకృత వంటశాల నుంచి పాఠశాలల వరకు సమర్థవంతమైన లాజిస్టిక్స్ వ్యవస్థను ఏర్పాటు చేసి, విద్యార్థులకు నాణ్యమైన అల్పాహారం అందేలా చర్యలు తీసుకుంటున్నారు.ఈ పథకం ద్వారా విద్యార్థుల పోషకాహార అవసరాలను తీర్చడంతో పాటు, పాఠశాలల పట్ల విద్యార్థులు -మిగతా 2లో

ఆసుపత్రుల నిర్మాణ పనులు
ప్రణాళిక ప్రకారం పూర్తి చేయాలి

- తుది దశలో ఉన్న భవన నిర్మాణ పనులు శరవేగంగా పూర్తి చేయాలి
- కలెక్టర్ గరిమ అగ్రవాల్
- ఇంజనీరింగ్, వైద్యశాఖ అధికారులతో కలెక్టర్ సమీక్ష

చురకలు ప్రతినిధి, రాజన్న సిరిసిల్ల, అక్టోబర్ 30: జిల్లాలో నూతన ఆసుపత్రుల భవన నిర్మాణ పనులను ప్రణాళికా ప్రకారం పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. 15వ ఆర్థిక సంఘం నిధులతో జిల్లాలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సబ్ సెంటర్ల నిర్మాణం, అలాగే జిల్లా కేంద్రంలోని జీ జీ హెచ్, ఏరియా ఆసుపత్రి, సీ హెచ్ సీ ల్లో వసతుల కల్పన తదితర అంశాలపై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో శుక్రవారం జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, పంచాయతీరాజ్ శాఖ, టీజీఎంఐడీసీ, వైద్య ఆరోగ్య శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. 15 ఆర్థిక సంఘం నిధులతో పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ శాఖ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా 16 సబ్ సెంటర్ల నిర్మాణ పనులు చేపట్టారు. ఇప్పటికే 7 పూర్తి అయ్యాయి. మిగతా పనులు పురోగతిలో ఉన్నాయని, రుద్రంగి మండల కేంద్రంలో పీహెచ్ సీ భవన నిర్మాణ పనులు తుది దశకు -మిగతా 2లో

ఉపాధి హామీ లక్ష్యాల సాధనలో నిర్లక్ష్యం సహించేది లేదు

- మార్చి నాటికి 100 శాతం పన్నుల వసూళ్లు పూర్తి చేయాలి
- జగిత్యాల కలెక్టర్ బి. సత్యప్రసాద్

చురకలు ప్రతినిధి, జగిత్యాల, అక్టోబర్ 30: గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి హామీ పనులను వేగవంతం చేయడంతో పాటు జాబ్ కార్డులు కలిగిన ప్రతి ఒక్కరికీ నిరంతరం ఉపాధి కల్పించాలని, గ్రామాల్లో శాశ్వత ఆస్తుల సృష్టికి ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ సంబంధిత గ్రామ, మండల స్థాయి అధికారులతో పెగడపల్లి మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాబోయే 2027 జూన్, జూలై నెలల వరకు ఉపాధి హామీ పనుల నిర్వహణకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని, కూలీలకు నిరంతర ఉపాధి కల్పించేందుకు అదనపు పనులను గుర్తించి తగినన్ని అంచనాలు రూపొందించి ముందస్తుగా అనుమతులు, మంజూరులు పొందాలని సూచించారు. ఉపాధి హామీ పథకం కింద సోక్ పిట్స్, ఫామ్ పాండ్స్, నర్సరీల ఏర్పాటు, మొక్కల పెంపకం తదితర పనులను ప్రణాళికాబద్ధంగా చేపట్టాలని సూచించారు. ప్రతి గ్రామపంచాయతీలో జాబ్ కార్డుదారుల సంఖ్య, కూలీల అవసరాలు, అందుబాటులో ఉన్న పనులను గుర్తించి నిర్దేశిత లక్ష్యాలకు అనుగుణంగా పనులు చేపట్టాలని ఆదేశించారు. గ్రామ పంచాయతీలు, మండలాల వారీగా ఉపాధి హామీ పనుల పురోగతిని నిరంతరం సమీక్షించాలని, కూలీల హాజరు శాతాన్ని పెంచేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను సూచించారు. లక్ష్యాల సాధనలో వెనుకబడిన గ్రామాలు, మండలాలపై ప్రత్యేక దృష్టి సారించి పనుల పురోగతిని -మిగతా 2లో

ఉపాధ్యాయుడికి సన్మానం

చురకలు (పెద్దపల్లి జిల్లా ప్రతినిధి)కమాన్ పూర్,అక్టోబర్ 30 : కమాన్ పూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పని చేస్తు పదవి విరమణ పొందుతున్న సందర్భంగా పాఠశాలలో శుక్రవారం పదవి విరమణ వీడ్కోలు కార్యక్రమం మండల విద్యాధికారి ఇల్లందుల విజయ్ కుమార్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుడు వంగల భరత్ కుమార్ - శ్రీదేవి దంపతులకు అతిథులు,సహ ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు,అధికారులు శాలువాలు కప్పి ఘనంగా ఆత్మీయ సత్కారం చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ప్రియాంక, తహసీల్దార్ వాసంతి, స్థానిక సర్పంచ్ రంగు సత్యనారాయణ గౌడ్, డీ. టీ. ఎఫ్ జిల్లా అధ్యక్షులు మల్లా రాంకిషన్ రావు లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

శ్రీధర్ బాబుతోనే గ్రామాల అభివృద్ధి

చురకలు (పెద్దపెల్లి జిల్లా ప్రతినిధి)కమాన్‌పూర్ అక్టోబర్ 30 : రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తోనే గ్రామాల అభివృద్ధి చెందుతుందని కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు సయ్యద్ అన్వర్ మాజీ సర్పంచ్ ఆకుల ఓదెలు అన్నారు.కమాన్‌పూర్ మండలం గుండారం గ్రామంలో ఇందిరమ్మ గృహ లబ్ధిదారులకు ఇందిరమ్మ పథకం మంజూరి పత్రాలను శు క్రవారం అందజేశారు. ఈ సందర్భంగా అన్వర్ మాట్లాడుతూ రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు గుండారం గ్రామంలో ఏడుగురికి ఇందిరమ్మ గృహాలు మంజూరయ్యాయని అలాగే మరికొంత మంది నిరుపేదలను గుర్తించి వారికి గృహాలు అందజేయడమే ప్రథమ ధ్యేయమని అన్నారు. శ్రీధర్ బాబు తోనే గ్రామాల అభివృద్ధి చెందుతుందని ఇందులో భాగంగా కమాన్ పూర్ మండలంలో అంతర్గత రోడ్లు గ్రామపంచాయతీ భవనాలు వైకుంఠ రథాలు ఎన్నో ఇటీవల అందజేయడం జరిగిందని అన్వర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గుండారం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు పిడుగు శంకర్, కమాన్ పూర్ సర్పంచ్ రంగు సత్యనారాయణ గౌడ్,ఉప సర్పంచ్ అంబిరి రాజేందర్, మాజీ సర్పంచు పిడుగు నరసయ్య, వార్డు సభ్యులు దామెర దేవయ్య పిడుగు ఎల్‌ఐసి సది, నాయకులు ముకుంద శ్రవణ్, వడ్లకొండ శంకర్, ఆకుల వెంకటేష్, ఆకుల రమేష్, ముధం కొమురయ్య, ముదాం రాములు, రాచకొండ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

అన్ని వర్గాల అభివృద్దే ప్రభుత్వ ధ్యేయం

మొదటి పేజీ తరువాయి...నిర్మాణానికి మంత్రులతో కలిసి శంకుస్థాపన చేశామని, 2600 మంది విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందన్నారు. డబుల్ బెడ్ రూం ఇండ్లకు మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని, అర్బన్ హౌసింగ్ కాలనీలో మసీద్ కు స్థలం, నిధులు మంజూరు చేశామని తెలిపారు. కుల మత భేదం లేకుండా అన్ని వర్గాల అభివృద్ధికి కృషి చేస్తున్నామని, జగిత్యాల జిల్లా అభివృద్ధికి 40 లక్షలు మంజూరయ్యాయని, త్వరలో భూమిపూజ చేస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఈ రహమాన్, ఈఈ లక్ష్మణ్ రావు, వైస్ చైర్మన్ జీనత్ పర్వీన్ మున్నా, మాజీ చైర్మన్ గిరి నాగభూషణం, కౌన్సిలర్లు, మైనారిటీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సైబర్ మోసాల నుంచి రక్షణకు అప్రమత్తతే ఆయుధం

చురకలు పెద్దపెల్లి జిల్లా ప్రతినిధి(గోదావరిఖని కమాన్ పూర్) అక్టోబర్ 30: : సైబర్ నేరాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించడంతో పాటు,ఆన్‌లైన్ మోసాల పట్ల ప్రజలను అప్రమత్తం చేయాలనే లక్ష్యంతో రామగుండం పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లా గోదావరిఖని గాంధీ చౌరస్తాలో శు క్రవారం రాత్రి సైబర్ భద్రతా అవగాహన మొబైల్ ఫ్లాష్ ర్యాలీ నిర్వహించారు. "పాజ్.. థింక్.. వెరిఫై" పాటించాలి ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.. సైబర్ నేరాల నుంచి రక్షణ పొందేందుకు ప్రతి ఒక్కరూ మూడు సూత్రాలను పాటించాలని సూచించారు.అపరిచిత వ్యక్తుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్,మెసేజ్‌లు, ఈ-మెయిల్స్, లింకులు,సోషల్ మీడియా సందేశాలు ను నమ్మవద్దన్నారు.

బాలలకు భద్రతకు చట్టాలపై అవగాహన కల్పించాలి

-ఆల్ ఫోర్స్ విద్యా సంస్థల చైర్మన్ నరేందర్ రెడ్డి
-పోక్సో చట్టంపై విద్యార్థులకు న్యాయ విజ్ఞాన సదస్సు
-విద్యార్థులకు అవగాహన కల్పించిన సీనియర్ సివిల్ జడ్జి పిబి కిరణ్ కుమార్

చురకలు ప్రతినిధి హుజూరాబాద్ అక్టోబర్ 30 : బాలలపై జరిగే లైంగిక వేధింపులను అరికట్టడంతో పాటు, వారి హక్కులకు చట్టపరమైన రక్షణ కల్పించేందుకు విద్యార్థుల్లో చట్టాలపై అవగాహన పెంపొందించడం ఎంతో అవసరమని ఆల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ వి. నరేందర్ రెడ్డి అన్నారు. పట్టణంలోని ఆల్ఫోర్స్ జీనియస్ పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సులో సీనియర్ సివిల్ జడ్జి పి.బి. కిరణ్ కుమార్ విద్యార్థులకు పోక్సో చట్టంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంచి స్పర్శ, చెడు స్పర్శ మధ్య తేడాలను గుర్తించాలని, ఎవరైనా అసభ్యంగా ప్రవర్తించినా, లైంగిక వేధింపులకు పాల్పడినా భయపడకుండా వెంటనే తల్లిదండ్రులు లేదా ఉపాధ్యాయులకు తెలియజేయాలని సూచించారు. బాలలపై లైంగిక నేరాలకు పాల్పడటం చట్టరీత్యా శిక్షార్హమని స్పష్టం చేశారు. ఇలాంటి ఘటనలను దాచిపెట్టకుండా సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని తెలిపారు. ప్రతి విద్యార్థి తన హక్కుల గురించి తెలుసుకోవడంతో పాటు వ్యక్తిగత భద్రత పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ముఖ్యంగా సామాజిక మాధ్యమాల వినియోగంలో జాగ్రత్తలు పాటించాలని, అపరిచిత వ్యక్తులతో ఆన్‌లైన్‌లో వ్యక్తిగత వివరాలను పంచుకోవద్దని హెచ్చరించారు. బాలల భద్రత కేవలం తల్లిదండ్రుల బాధ్యత మాత్రమే కాదని, పాఠశాలలు, ఉపాధ్యాయులు, సమాజం కూడా సమష్టి బాధ్యతగా తీసుకోవాలని వక్తలు పేర్కొన్నారు. విద్యార్థులకు సురక్షితమైన వాతావరణం కల్పించడంతో పాటు చట్టాలపై అవగాహన పెంపొందించినప్పుడే బాలల హక్కులను సమర్థవంతంగా పరిరక్షించగలమని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థుల హాజరు శాతంలో పెరుగుదల

మొదటి పేజీ తరువాయి... మరియు తల్లిదండ్రుల్లో సానుకూల దృక్పథాన్ని పెంపొందించవచ్చు. తద్వారా విద్యార్థుల క్రమబద్ధమైన హాజరు, పాఠశాలల్లో విద్యార్థుల నమోదు సంఖ్య పెరుగుదల, డ్రాపౌట్ల తగ్గింపు మరియు విద్యా ఫలితాల మెరుగుదలకు దోహదపడుతుంది.ఈ కార్యక్రమాన్ని మరింత విస్తరించే చర్యల్లో భాగంగా వచ్చే సోమవారం నుంచి తిమ్మాపూర్ మండలంలో కూడా అల్పాహార పంపిణీ ప్రారంభించనున్నారు. ఈ నెలాఖరులోగా కరీంనగర్ జిల్లాలోని అన్ని మండలాల్లో ఈ పథకాన్ని అమలు చేయడానికి జిల్లా విద్యాశాఖ చర్యలు చేపడుతోంది.విద్యార్థుల ఆరోగ్యం, విద్య మరియు ఉజ్వల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమాన్ని జిల్లాలోని అన్ని మండలాలకు విస్తరించి, ప్రతి విద్యార్థికి నాణ్యమైన అల్పాహారం అందించడమే లక్ష్యంగా జిల్లా విద్యాశాఖ, సంబంధిత అధికారులు మరియు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సమన్వయంతో పనిచేస్తున్నారు.విద్యార్థుల సంక్షేమమే లక్ష్యంగా, నాణ్యమైన విద్యతో పాటు పోషకాహారం అందిస్తూ ప్రభుత్వ పాఠశాలలను మరింత బలోపేతం చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది.

ఉపాధి హామీ లక్ష్యాల సాధనలో నిర్లక్ష్యం సహించేది లేదు

మొదటి పేజీ తరువాయి....మెరుగుపరచాలని స్పష్టం చేశారు. నిర్దేశిత లక్ష్యాలను సాధించడంలో నిర్లక్ష్యం వహించే అధికారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గ్రామ పంచాయతీల ఆదాయ వనరులను పెంపొందించేందుకు పన్నుల వసూళ్లపై ప్రత్యేక దృష్టి సారించాలని, వచ్చే మార్చి నెల నాటికి నూటికి నూరు శాతం పన్నుల వసూళ్లు పూర్తి చేయాలని ఆదేశించారు. కొన్ని మండలాల్లో పన్నుల వసూళ్లు ఆశించిన స్థాయిలో లేకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ, ప్రతి గ్రామపంచాయతీ నిర్దేశిత లక్ష్యాన్ని చేరుకోవాలని సూచించారు. పన్నుల వసూళ్ల వివరాలను తప్పనిసరిగా ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని, ఆన్‌లైన్‌లో నమోదైన రికార్డులనే ప్రామాణికంగా పరిగణనలోకి తీసుకుంటామని స్పష్టం చేశారు. పంచాయతీ కార్యదర్శులు, టెక్నికల్ అసిస్టెంట్లు, ఎంపీడీవోలు, ఇతర సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేస్తూ ఉపాధి హామీ పనుల పురోగతి, గ్రామాల్లో ఆస్తుల సృష్టి, పన్నుల వసూళ్ల లక్ష్యాలను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. విధుల నిర్వహణలో నిర్లక్ష్యం వహించే పంచాయతీ కార్యదర్శులు, సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈఓ గౌతమ్ రెడ్డి, డీఆర్డీఓ రఘువరన్, ఆర్డీఓ మధుసూదన్, ఎంపీడీఓ, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ పథకం సిబ్బంది, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఆసుపత్రుల నిర్మాణ పనులు ప్రణాళిక ప్రకారం పూర్తి చేయాలి

మొదటి పేజీ తరువాయి...
చేరుకున్నాయని జిల్లా కలెక్టర్ దృష్టికి అధికారులు తీసుకెళ్లారు. టీజీఎంఐడీసీ ఆధ్వర్యంలో ఇల్లంతకుంటలో సీ హెచ్ సీ నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా జిల్లాలో ఆసుపత్రుల భవన నిర్మాణ పనులు ప్రణాళిక ప్రకారం శరవేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. తుది దశలో ఉన్న భవన నిర్మాణ పనులను ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా అన్ని వసతులతో పూర్తి చేసి ప్రారంభానికి సిద్ధం చేయాలని సూచించారు. జిల్లా కేంద్రంలోని జీ జీ హెచ్, వేములవాడ ఏరియా ఆసుపత్రి, ఎల్లారెడ్డిపేట, గంభీరావుపేట సీ హెచ్ సీ ల్లో కావాల్సిన వైద్యయంత్ర పరికరాలు, సామగ్రి, అభివృద్ధి పనులను త్వరితగతిన చేపట్టి పూర్తి చేయించాలని ఆదేశించారు. ఇల్లంతకుంట సీ హెచ్ సీ నిర్మాణ పనులను గడువులోగా పూర్తిచేసి వినియోగంలోకి తీసుకురావాలని స్పష్టం చేశారు. సమావేశంలో జిల్లా వైద్యాధికారి ఏంజెలా ఆల్ఫ్రెడ్, ఈఈ పీఆర్ సుదర్శన్ రెడ్డి, వైద్య కళాశాల ప్రిన్సిపాల్ రాజేశ్వరి, వేములవాడ ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ సుభాషిణి, వైద్యులు సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకున్న మంత్రి

మొదటి పేజీ తరువాయి...
అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, ఆలయ కమిటీ చైర్మన్ సంపత్ రావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజాబాబు, భూపాలపల్లి మున్సిపల్ చైర్మన్ బుర్రా కొమురయ్య, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

చల్ గల్‌లో పోక్సో చట్టంపై అవగాహన

చురకలు విలేకరి, జగిత్యాల, అక్టోబర్ 30 : జగిత్యాల రూరల్ మండలంలోని జెడ్పీహెచ్‌ఎస్ చల్ గల్ పాఠశాలలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో పోక్సో చట్టంపై న్యాయ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. డీఎల్ఎస్ఏ కార్యదర్శి సరిత మట్ట హాజరై పిల్లలపై లైంగిక వేధింపుల నుంచి రక్షణకు పోక్సో చట్టం అమలులో ఉందని, నిబంధనలు, శిక్షలు, బాధితులకు కల్పించే రక్షణలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. గుడ్ టచ్, బ్యాడ్ టచ్ మధ్య తేడాను గుర్తించాలని, ఎవరైనా అసభ్యంగా ప్రవర్తిస్తే తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు తెలపాలని సూచించారు. బాలల రక్షణలో అందరూ సమన్వయంతో పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సీడీపీఓ సురేష్, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

మహిళా సాధికారతకు ప్రభుత్వం కృషి చేస్తోంది

-జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్

చురకలు ప్రతినిధి, జగిత్యాల, అక్టోబర్ 30 : మహిళా సాధికారతకు ప్రభుత్వం కృషి చేస్తోందని, యువత స్వయం ఉపాధి అవకాశాలు సృష్టించుకోవాలని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు. జగిత్యాల రూరల్ మండలం పొలాస, నర్సింగ్ పూర్ గ్రామాలకు చెందిన ముగ్గురు మైనారిటీ మహిళలకు ఇందిరమ్మ మైనారిటీ మహిళా యోజన కింద ఒక్కొక్కరికి రూ.50 వేల చొప్పున చెక్కులను శుక్రవారం తన క్యాంపు కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకుని మహిళలు స్వయం ఉపాధి రంగంలో రాణించాలని, మహిళా సాధికారతకు ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. యూనియన్ బ్యాంక్ ఆధ్వర్యంలో ఆర్ సెటి ద్వారా శిక్షణ ఇస్తున్నామని పేర్కొన్నారు. పొలాసకు చెందిన సైమా సమీర్, రహీమా బేగం, నర్సింగ్ పూర్ కు చెందిన అఫ్రీనా బేగంలకు చెక్కులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు గాజంగి నందయ్య, ఎంపీడీవో రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

ఛలో ఢిల్లీకి బయలుదేరిన కాంగ్రెస్ నాయకులు

చురకలు ప్రతినిధి, జగిత్యాల, అక్టోబర్ 30 : ఓట్ చోరీకి నిరసనగా నవంబర్ 1న ఢిల్లీలో నిర్వహించనున్న ఛలో ఢిల్లీ కార్యక్రమంలో పాల్గొనేందుకు జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు శుక్రవారం జగిత్యాల జిల్లా కేంద్రం నుండి బయలుదేరారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకుడు గాజంగి నందయ్య ఆధ్వర్యంలో బయలుదేరిన బస్సును జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

భూగర్భ జలాల తగ్గుదలపై అప్రమత్తంగా ఉండాలి

- వరి సాగుకు ప్రత్యామ్నాయంగా ఆరుతడి పంటలను ఎంచుకోవాలి

-ఇబ్రహీంపట్నం వ్యవసాయ శాఖ అధికారి అకు రాజ్ కుమార్

చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం అక్టోబర్ (30) : ప్రస్తుత ఎల్‌నినో పరిస్థితులు, ఖరీఫ్ సీజన్‌లో నమోదైన తక్కువ వర్షపాతం, భూగర్భ జలాల లభ్యత తగ్గడం, అక్టోబర్‌లోనూ అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్న నేపథ్యంలో రైతులు అప్రమత్తంగా ఉండాలని ఇబ్రహీంపట్నం మండల వ్యవసాయ అధికారి ఆకు రాజ్‌కుమార్ సూచించారు. వరి సాగుకు ప్రత్యామ్నాయంగా తక్కువ నీటితో పండించే ఆరుతడి పంటల సాగుకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. శుక్రవారం ఇబ్రహీంపట్నం మండలం వర్షకొండ గ్రామంలో నిర్వహించిన ఖేతీ బచావో అభియాన్ కార్యక్రమంలో రైతులకు పంటల మార్పిడి, నీటి పొదుపు పద్ధతులపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ భూమి స్వభావం, అందుబాటులో ఉన్న నీటి వనరులను బట్టి కంది, పెసర, మినుము, శనగ, జొన్న, మొక్కజొన్నతో పాటు నువ్వులు, కుసుమ వంటి నూనెగింజల పంటలను సాగు చేయాలని సూచించారు. తక్కువ పంటకాలం కలిగిన కూరగాయలు, ఆకుకూరల సాగును చేపట్టడం ద్వారా రైతులు తక్కువ సమయంలో ఆదాయం పొందవచ్చన్నారు. ఆరుతడి పంటల సాగుతో నీటి వినియోగం తగ్గడమే కాకుండా సాగు పెట్టుబడి ఖర్చులను కూడా నియంత్రించుకోవచ్చని తెలిపారు. మారుతున్న వాతావరణ పరిస్థితులు, భూగర్భ జలాల తగ్గుదలను దృష్టిలో ఉంచుకొని రైతులు పంటల ఎంపికలో ముందస్తు ప్రణాళికతో వ్యవహరించాలన్నారు. నీటి వనరులను పొదుపుగా వినియోగించుకుంటూ పంటల వైవిధ్యానికి ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చుకోవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పొనకంటి వెంకట్, వ్యవసాయ విస్తరణ అధికారి సాయికృప గ్రామ రైతులు పాల్గొన్నారు.

విద్యార్థినులకు నాణ్యమైన,పౌష్టికాహారం అందించాలి

- కస్తూర్బా పాఠశాలలో మధ్యాహ్న భోజనం తనిఖీ

చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం అక్టోబర్ (30) : జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో మధ్యాహ్న భోజన పథకాన్ని జిల్లా సంక్షేమ అధికారి డాక్టర్ భాస్కర్, ఇబ్రహీంపట్నం తహసీల్దార్ వరప్రసాద్ శుక్రవారం తనిఖీ చేశారు. పాఠశాలలో విద్యార్థినులకు అందిస్తున్న మధ్యాహ్న భోజన నాణ్యత, వంటకాల తయారీ విధానం, వంటగది పరిశుభ్రత, ఆహార పదార్థాల నిల్వ తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులు విద్యార్థినులతో నేరుగా మాట్లాడి భోజనం ఎలా ఉంటోంది? ప్రతిరోజూ మెనూ ప్రకారం ఆహారం అందిస్తున్నారా? భోజనంలో ఏమైనా సమస్యలు ఉన్నాయా? అనే విషయాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థినులకు అందిస్తున్న ఆహారాన్ని పరిశీలించి, భోజన నాణ్యత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని సిబ్బందికి సూచించారు. పాఠశాలల్లో విద్యా ప్రమాణాలతో పాటు విద్యార్థుల ఆరోగ్యం, ఆహార నాణ్యత, పారిశు ధ్యానికి కూడా సమాన ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు మానసిక ఆరోగ్యం, పరిశుభ్రతపై అవగాహన

చురకలు విలేకరి,మెట్ పల్లి, అక్టోబర్ 30 : మెట్ పల్లి పట్టణంలోని ఎం.జె.పి.బి.సి.డబ్ల్యూ.ఆర్.ఎస్ బాలుర పాఠశాలలో మండల వైద్యాధికారి డాక్టర్ ఎల్లాల అంజిత్ రెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులకు మానసిక ఆరోగ్యం, వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు మానసిక,శారీరక ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని సూచించారు. ఒత్తిడి, ఆందోళనలను అధిగమించేందుకు తగిన నిద్ర, వ్యాయామం,సమతుల్య ఆహారం అవసరమన్నారు. అనంతరం పాఠశాలలో వైద్య శిబిరం నిర్వహించి విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు చేసి తగిన వైద్య సూచనలు అందించారు.

ఉక్రెయిన్ మృతదేహం రాక మరో వారం ఆలస్యం

చురకలు ప్రతినిధి, జగిత్యాల, అక్టోబర్ 30: రష్యా క్షిపణి దాడిలో ఉక్రెయిన్ లో మృతి చెందిన హస్నాబాద్ కు చెందిన వావిలాల సుదర్శన్ గౌడ్ మృతదేహం స్వదేశానికి రావడానికి మరో వారం ఆలస్యం కానుంది. ఉక్రెయిన్ నుంచి రోడ్డు మార్గంలో పోలాండ్ లోని వార్సాకు తరలించిన అనంతరం సాంకేతిక సమస్యలతో రవాణా వాయిదా పడినట్లు ఉక్రెయిన్ లోని భారత రాయబార కార్యాలయం తెలంగాణ ప్రభుత్వానికి, సీఎం ప్రవాసీ ప్రజావాణి కోఆర్డినేటర్ మంద భీంరెడ్డికి ఈ-మెయిల్ ద్వారా తెలిపింది. అక్టోబర్ 31 తెల్లవారుజామున హైదరాబాద్ చేరుకోవాల్సి ఉండగా ప్రస్తుతం మృతదేహాన్ని వార్సా మార్చురీలో భద్రపరిచారు. నవంబర్ 7 తెల్లవారుజామున వార్సా నుంచి ఆమ్ స్టర్ డామ్ మీదుగా కేఎల్ఎం విమానంలో హైదరాబాద్ కు చేరుకుంటుందని తెలిపారు.



Updates in itinerary on transportation of mortal remains of Late Sri Avilala Sudarshan from Ukraine to India.

Dear Sir/Madam,

Please refer to the trailing mail regarding repatriation of mortal remains of Late SUDARSHAN AVILALA (S/o Mr. POCHAIAH AVILALA) holder of Indian Passport No. [redacted]32. It is hereby informed that transportation of the mortal remains from Warsaw, Poland to Hyderabad via Amsterdam by KLM Royal Dutch Airlines has been postponed due to some technical issues at Warsaw. The mortal remains is presently kept at mortuary in Warsaw. Updated itinerary for transportation of mortal remains are given below:

Flight No	From	To
KL 1314	Warsaw 05 November 2026 Expected Departure:16:55 PM (local time)	Amsterdam 05 November 2026 Expected Arrival (19:00local time)
KL 873	Amsterdam 06 November 2026 Expected Departure:11:30(local time)	Hyderabad 07 November 2026 Expected Arrival: 01:05 (local time)

The mortal remains will be received at Rajiv Gandhi International Airport, Hyderabad (India) by the Mr.Vavilala Naveen, Aadhar No: [redacted]590, Mobile No. +91-9[redacted]97, Mr.Vavilala Santhosh, Aadhaar No 727[redacted]6, Mobile No. +91-9[redacted]0, representatives of Indian Funeral Service, Mr. Elroy Manuel Noronha, and Passport no: [redacted]75 Mobile No. +91-9[redacted]. The mortal remains later will be transported from Hyderabad Airport to home town of Mr. Sudarshan Avilala by road.

కాంగ్రెస్ హామీలను నెరవేర్చడంలో విఫలమైంది

-మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్

చురకలు విలేకరి, ధర్మపురి, అక్టోబర్ 30 : కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. ధర్మపురి మండలం నేరెల్ల గ్రామానికి చెందిన కాంగ్రెస్, బీజేపీ నాయకులు శుక్రవారం హైదరాబాద్ లో ఆయన సమక్షంలో బీఆర్ఎస్ లో చేరారు. వారికి గులాబీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసీఆర్ విధానాలు, బీఆర్ఎస్ పాలన పట్ల ప్రజల్లో విశ్వాసం ఉందని, కాంగ్రెస్ మోసపూరిత హామీలతో ప్రజలను మోసం చేసిందని అన్నారు. పార్టీలో చేరిన కాసారపు రాజా గౌడ్,మామిడిపెల్లి రాజయ్య, జంగిలి మహేష్ తదితరులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుంపుల రమేష్, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఐఐఎస్సీ బెంగళూరును సందర్శించిన పీఎంశ్రీ హెచ్ఎంలు

చురకలు ప్రతినిధి,జగిత్యాల,అక్టోబర్ 30 : పీఎంశ్రీ పాఠశాలల ప్రధానోపాధ్యాయుల నాయకత్వ సామర్థ్యాల పెంపులో భాగంగా జగిత్యాల జిల్లాకు చెందిన 20 మంది హెచ్ ఎం లు బెంగళూరులోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ను సందర్శించారు. ఏఎంఓ చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఎక్స్ పోజర్ విజిట్‌లో నూతన విద్యా విధానాలు, పాఠశాల నిర్వహణ, నాయకత్వ లక్షణాలపై అవగాహన పొందారు.విద్యా ప్రమాణాలు మెరుగు పరిచేందుకు ఉత్తమ పద్ధతులను తెలుసుకున్నారు.ఈ సందర్శన పాఠశాలల సమగ్ర అభివృద్ధికి దోహదపడుతుందని ప్రధానోపాధ్యాయులు పేర్కొన్నారు.

సాంస్కృతిక మహోత్సవంలో జగిత్యాల ఉపాధ్యాయిని ప్రతిభ

చురకలు విలేకరి, జగిత్యాల, అక్టోబర్ 30 : హైదరాబాద్ రవీంద్రభారతిలో మూడు రోజులుగా జరిగిన ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ మ్యూజిక్, డాన్స్, షార్ట్ ఫిల్మ్ సెలక్షన్స్ లో జగిత్యాల జిల్లా టీచర్ ఆల్ రౌండర్ గా నిలిచారు. తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సెక్రటేరియట్ అసోసియేషన్ సంయుక్తంగా అక్టోబర్ 28 నుంచి 30 వరకు రాష్ట్రస్థాయి ఎంపికలు నిర్వహించాయి. ఇందులో కొడిమ్యాల మండలం ఆరపల్లి ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు మారపెల్లి శ్రావణి క్లాసికల్ సోలో డాన్స్, ఫోక్ గ్రూప్ డాన్స్, ఫోక్ సోలో డాన్స్, షార్ట్ ఫిల్మ్, ఫోక్ గ్రూప్ సాంగ్ విభాగాల్లో ప్రతిభ కనబరిచి ఆల్ రౌండర్ బెస్ట్ పెర్ఫార్మర్ గా ఎంపికయ్యారు. కల్చర్ సెక్రటరీ యామిని కనకధార, కల్చరల్ వింగ్ మేనేజర్ శ్రీశైలం సర్టిఫికెట్ అందజేసి అభినందించారు.

గ్రామాల్లో నీటి సంరక్షణ పనులకు ప్రాధాన్యత ఇవ్వాలి

-భూగర్భ జలాల పెంపు, వ్యవసాయ ఉత్పాదకతకు చర్యలు చేపట్టాలి
-జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్

చురకలు ప్రతినిధి, జగిత్యాల, అక్టోబర్ 30 : గ్రామీణ ప్రాంతాల్లో నీటి సంరక్షణ పనులను విస్తృతంగా చేపట్టి, భూగర్భ జలాల పెంపుతో పాటు వ్యవసాయ ఉత్పాదకతను పెంపొందించాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం గొల్లపల్లి మండలంలోని అగ్గిమల్ల , గంగాదేవి పల్లి గ్రామాల్లో పర్యటించి, గ్రామాల్లో చేపడుతున్న నీటి సంరక్షణ పనులు, ఫామ్ పాండ్లు, ఇంకుడు గుంతలు, గ్రామ పంచాయతీ భవన నిర్మాణ పనులను పరిశీలించారు.పెగడపెల్లి మండలం నంచర్ల గ్రామంలో ఫామ్ పాండ్ నిర్మాణ పనులను తనిఖీ చేసి, పనుల పురోగతిని పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎల్ నినో ప్రభావం దృష్ట్యా ప్రతి గ్రామ పంచాయతీలో జలసిరి కార్యక్రమం కింద నీటి సంరక్షణ పనులను ప్రణాళికాబద్ధంగా చేపట్టాలని సూచించారు.ఫామ్ పాండ్లు, ఇంకుడు గుంతలు, స్టోన్ ట్రెంచెస్, కాంటూర్ కందకాలు వంటి పనులను అవసరమైన ప్రాంతాల్లో గుర్తించి చేపట్టాలని తెలిపారు.వర్షపు నీటిని ఒడిసిపట్టి భూగర్భ జలాలను పెంపొందించడంతో పాటు భూమి తేమను కాపాడి వ్యవసాయ ఉత్పాదకత పెరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు.వీబీజిరామ్ పథకం కింద రాబోయే రోజుల్లో చేపట్టాల్సిన పనులను ముందుగానే గుర్తించి, గ్రామాల అవసరాలకు అనుగుణంగా కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. నీటి సంరక్షణ, భూసార పరిరక్షణ, గ్రామీణ ఆర్థిక అభివృద్ధికి దోహదపడే పనులకు ప్రాధాన్యతనిస్తూ ఉపాధి హామీ నిధులను సమర్థవంతంగా వినియోగించాలని సూచించారు. ఈ పర్యటనలో డీఆర్డీఓ రఘువరన్, ఆర్డీఓ మధుసూదన్,ఈఈ,డీఈ, రెండు మండలాల ఎంపీడీఓలు, పీఆర్ఏఈలు, ఏపీఓలు,ఉపాధిహామీ పథకం సిబ్బంది, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ప్రతి రైతుకు ఫార్మర్ రిజిస్ట్రీ తప్పనిసరి

-జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్

చురకలు ప్రతినిధి, జగిత్యాల, అక్టోబర్ 30 : ప్రతి రైతు ఫార్మర్ రిజిస్ట్రీలో తప్పనిసరిగా నమోదు అయ్యేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ బి. సత్యప్రసాద్ ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ లో అగ్రి స్టాక్, వ్యవసాయ యాంత్రీకరణ, ధాన్యం కొనుగోలు ఏర్పాట్లపై టాస్క్ ఫోర్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భూముల జియో ట్యాగింగ్, డిజిటల్ క్రాప్ సర్వే ద్వారా పంటల వివరాలను సేకరించి ఆన్ లైన్ లో నమోదు చేయాలన్నారు.వ్యవసాయ యాంత్రీకరణ పరికరాలను రైతు సంఘాల ద్వారా సద్వినియోగం చేసుకోవాలని, ప్రతి నియోజకవర్గానికి ఒక పీఏసీఎస్ ను ఎంపిక చేసి సీహెచ్ సీ యూనిట్ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. ధాన్యం కోతలు పెరుగుతున్న నేపథ్యం లో కొనుగోలు కేంద్రాలను ముందస్తుగా సిద్ధం చేయాలని,గోనె సంచులు, వేయింగ్ మిషన్లు, తేమ మిషన్లు,ప్యాడీ క్లీనర్లు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు.ప్రభుత్వ కేంద్రాలు అందుబాటులో ఉంటే ప్రైవేట్ మార్కెట్ లోనూ మంచి ధర లభిస్తుందన్నారు.ఈ సమావేశంలో వ్యవసాయ,ఉద్యాన, సహకార,మార్కెటింగ్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఆయిల్‌పామ్ సాగుతో రైతులకు లాభాలు

చురకలు విలేకరి, మల్లాపూర్, అక్టోబర్ 30 : రైతులు ఆయిల్‌పామ్ సాగుపై దృష్టి సారించాలని జిల్లా వ్యవసాయ అధికారి వడ్డేపల్లి భాస్కర్ సూచించారు.శుక్రవారం మండలంలోని పాత దాంరాజ్‌పల్లి గ్రామ పంచాయతీ ఆవరణలో వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ ఆధ్వర్యంలో రైతులకు ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఏటా వంట నూనెలను విదేశాల నుంచి దిగుమతి చేసుకుంటున్నామని,ఈ నేపథ్యంలో ఆయిల్‌పామ్ సాగును ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. డ్రిప్, స్ప్రింక్లర్లపై అందించే సబ్సిడీలను రైతులు వినియోగించుకోవాలని సూచించారు. ప్రస్తుతం ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో యాసంగిలో వరి సాగుతో నష్టాలు వచ్చే అవకాశం ఉందని,నీటిని పొదుపుగా వాడుకుంటూ ఆరుతడి పంటలు సాగు చేయాలని కోరారు. పెసర, ఇనుము, జనుము, నువ్వుల విత్తనాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. పొలాల్లో ఫామ్ పాండ్స్, ఇళ్ల వద్ద ఇంకుడు గుంతలు నిర్మించుకుని నీటిని సంరక్షించు కోవాలన్నారు. కార్యక్రమంలో ఆత్మ డిప్యూటీ ప్రాజెక్టు డైరెక్టర్ సుధాకర్, కోరుట్ల ఏడీఏ దండ రమేష్,తహసీల్దార్ రాంచందర్, ఎంపీడీవో శ్రీకాంత్, ఉద్యానవన అధికారి శ్రీనివాస్ రెడ్డి, ఎఓ లావణ్య, సర్పంచ్ రొండ్ల రాజేశ్వరి, రాజారెడ్డి,ఆత్మచైర్మన్ వాకిటి భూమారెడ్డి, ఆర్ఐ అశోక్,ఏఈవో వైష్ణవి,పంచాయతీ కార్యదర్శి సౌజన్య, రైతులు పాల్గొన్నారు.

రైతులకు అవగాహన కల్పిస్తున్న వ్యవసాయ అధికారిని నాగమణి

చురకలు ప్రతినిధి కోరుట్ల, అక్టోబర్ 30 : కోరుట్ల మండలం సంగెం గ్రామంలో సాగు భూముల సంరక్షణ (ఖేత్ బచావో అభియాన్) కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు.మండలవ్యవసాయాధికారి నాగమణి మాట్లాడుతూ భూమి సారాన్ని కాపాడుకోవడంతో పాటు సాగు భూములను సంరక్షించుకునే పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించారు. యాసంగి సీజన్‌లో వరి సాగుకు అవసరమైన నీటి లభ్యత తక్కువగా ఉండే అవకాశం ఉన్నందున రైతులు వరి పంటకు బదులుగా అపరాల పంటల సాగుకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ప్రభుత్వం సబ్సిడీపై మినుముల విత్తనాలను అందుబాటులో ఉంచిందని, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని అపరాల సాగు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, ఉపసర్పంచ్‌తో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

ఓటర్ల జాబితా సవరణపై రాజకీయం వద్దు

-బిజెపి జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి

చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట అక్టోబర్ 30 : ఓటర్ల జాబితా సవరణ రాజ్యాంగబద్ధమైన ప్రక్రియ అని, దీనిపై కాంగ్రెస్ తప్పుడు ప్రచారం చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తోందని బీజేపీ జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి విమర్శించారు. పట్టణంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి శుక్రవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియను కాంగ్రెస్ పార్టీ కొత్తగా తీసుకొచ్చిన కార్యక్రమంగా ప్రచారం చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తోందని విమర్శించారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచే ఎన్నికల వ్యవస్థలో భాగంగా ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ కొనసాగుతోందని పేర్కొన్నారు. గతంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న సమయంలోనూ అనేకసార్లు ఓటర్ల జాబితా సవరణ జరిగిందని గుర్తుచేశారు. ఓటర్ల జాబితాలో మరణించిన వ్యక్తుల పేర్లు కొనసాగడం, ఒకే వ్యక్తికి రెండు లేదా అంతకంటే ఎక్కువ ప్రాంతాల్లో ఓట్లు నమోదు కావడం వంటి సమస్యలను గుర్తించి సరిచేయడం ఎన్నికల ప్రక్రియలో కీలకమైన అంశమని రెడ్డబోయిన గోపి తెలిపారు. అర్హత లేని పేర్లను నిబంధనల ప్రకారం తొలగించడం ద్వారా ఓటర్ల జాబితాను మరింత పారదర్శకంగా రూపొందించవచ్చని పేర్కొన్నారు. ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను కాంగ్రెస్ పార్టీ ఎందుకు వ్యతిరేకిస్తోందని ప్రశ్నించారు. ఓటర్ల జాబితా సవరణ అనేది ఏదైనా రాజకీయ పార్టీకి సంబంధించిన కార్యక్రమం కాదని, రాజ్యాంగబద్ధమైన ఎన్నికల ప్రక్రియలో భాగమని స్పష్టం చేశారు. జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఉద్యోగులు బూత్ లెవల్ ఆఫీసర్లుగా (బీఎల్ఓ) ఈ బాధ్యతలు నిర్వహిస్తున్నారని తెలిపారు. ఎన్నికల నిబంధనల ప్రకారం ఓటర్ల వివరాలను పరిశీలించి, అవసరమైన మార్పులు, చేర్పులు, తొలగింపులు చేపడుతున్నారని వివరించారు. ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియపై కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ప్రచారం ప్రజలను తప్పుదోవ పట్టించేలా ఉందని రెడ్డబోయిన గోపి విమర్శించారు.

తాగునీటి సరఫరాకు ముందస్తు చర్యలు చేపట్టాలి

-జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్
-మిషన్ భగీరథ అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష

చురకలు ప్రతినిధి,రాజన్న సిరిసిల్ల, అక్టోబర్ 30 : ఎల్ నినో ప్రభావం నేపథ్యంలో రాబోయే వేసవి కాలం ముగిసే వరకూ జిల్లాలో తాగునీటి సరఫరా సక్రమంగా జరిగేలా ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. వేసవి కాల సన్నద్ధత, తాగునీటి సరఫరాకు చేపట్టాల్సిన చర్యలపై జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో శుక్రవారం మిషన్ భగీరథ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. అగ్రహారం,రుద్రవరం పంప్‌హౌస్‌లలోని పంపుసెట్లను ఎప్పుడూ సిద్ధంగా ఉంచాలని, ఇంకా కావలసిన యంత్రాలు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని ఆదేశించారు. తాగునీటి సరఫరాలో అంతరాయం కలగకుండా ముందస్తుగా ఏర్పాట్లు చేయాలని సూచించారు. సమావేశంలో మిషన్ భగీరథ ఎస్ ఈ రాములు, ఈఈ లు ముజాహిద్ అన్వర్, సుమలత, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు రాము, విశ్వన్ తదితరులు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రమాదకర గుంతల పూడ్చివేత

-సర్పంచ్ చిర్రం నాగరాజు యాదవ్ చొరవ.. సొంత ఖర్చులతో సీసీ పనులు

చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట అక్టోబర్ 30 : సిరిసిల్ల-కామారెడ్డి ప్రధాన రహదారిపై హరిదాస్ నగర్, పదిర గ్రామాల మధ్య ఉన్న బ్రిడ్జి వద్ద ఏర్పడిన మూడు ప్రమాదకర గుంతలను ఎల్లారెడ్డిపేట లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం పూడ్చివేశారు. వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటూ, గుంతల కారణంగా ప్రమాదాలకు గురవుతున్న విషయాన్ని గుర్తించిన లయన్స్ క్లబ్ సభ్యులు సమస్య పరిష్కారానికి ముందుకొచ్చారు. లయన్స్ క్లబ్ సభ్యుడు,హరిదాస్ నగర్ గ్రామ సర్పంచ్ చిర్రం నాగరాజు యాదవ్ ప్రత్యేక చొరవ తీసుకొని తన సొంత ఖర్చులతో సీసీ కాంక్రీట్ ద్వారా గుంతలను పూడ్చివేయించారు. ప్రధాన రహదారిపై ప్రయాణించే వాహనదారులకు ప్రమాదాల ముప్పు తగ్గించడంతో పాటు ప్రజలకు ఇబ్బందులు తొలగించాలనే ఉద్దేశంతో ఈ పనులు చేపట్టారు. సామాజిక సేవలో భాగంగా ప్రజా సమస్యల పరిష్కారానికి లయన్స్ క్లబ్ సభ్యులు ముందుకు రావడంపై స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు సద్ది లక్ష్మారెడ్డి, వంగ శ్రీకాంత్, బందారపు లక్ష్మారెడ్డి, మేస్త్రి కిష్టారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వరి కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలి

-మాజీ మంత్రి టి.జీవన్ రెడ్డి

చురకలు ప్రతినిధి, జగిత్యాల, అక్టోబర్ 30 : ఖరీఫ్ వరి ధాన్యం సేకరణ కోసం ఐకేపీ, పీఏసీఎస్ కొనుగోలు కేంద్రాలను తక్షణమే ప్రారంభించాలని మాజీ మంత్రి, బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.జీవన్ రెడ్డి జగిత్యాల జిల్లా కలెక్టర్ ను కోరారు. ఈ మేరకు శుక్రవారం కలెక్టర్ కు లేఖ రాశారు. రాష్ట్రంలో సాగునీటి కొరత, విద్యుత్ అంతరాయాలు, కత్తెర పురుగు ఉధృతితో రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నారని పేర్కొన్నారు. జగిత్యాల జిల్లాలో ఇంతవరకు కొనుగోలు కేంద్రాలు ప్రారంభం కాకపోవడంతో ప్రైవేట్ రైస్ మిల్లర్లు, వ్యాపారులను ఆశ్రయించాల్సి వస్తోందని, క్వింటాకు మద్దతు ధర రూ.2461 ఉండగా వ్యాపారులు రూ.2100 నుంచి ప్రారంభించి ప్రస్తుతం రూ.2000కే కొనుగోలు చేస్తున్నారని తెలిపారు. బోనస్ రూ.500 కలిపి రూ.2961 రావాల్సి ఉండగా తక్కువ ధరకు కొనడం గమనించదగ్గ విషయమన్నారు. పొరుగు జిల్లాలైన కరీంనగర్, పెద్దపల్లిలో ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలు ప్రారంభమయ్యాయని, జగిత్యాలలో ప్రారంభం కాకపోవడం దురదృష్టకరమన్నారు. రైతులను మధ్య దళారుల నుంచి రక్షించేందుకు వెంటనే కేంద్రాలు ప్రారంభించాలని లేఖలో కోరారు.

బీసీ అసోసియేషన్ పెద్దపల్లి సర్కిల్ లైజన్ ఆఫీసర్‌గా సామల సత్యనారాయణ

చురకలు ప్రతినిధి మంథని, అక్టోబర్ 30 : బీసీ అసోసియేషన్ పెద్దపల్లి సర్కిల్ లైజన్ ఆఫీసర్‌గా నియమితులైన సామల సత్యనారాయణను శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సామల సత్యనారాయణ మర్యాదపూర్వకంగా మంథని డివిజన్ డీఈఈ ఆపరేషన్స్ శ్రీ ప్రభాకర్‌ను కలిశారు. నూతన బాధ్యతలు చేపట్టినందుకు ప్రభాకర్ ఆయనను అభినందించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఏ ఓ తిరుపతయ్య, ఏడీఈ ఆపరేషన్స్ మంథని రమేష్, గోదావరిఖని ఏడీఈ ఆపరేషన్స్ శ్రీనివాస్, సబ్ ఇంజనీర్లు రాజశేఖర్, కార్తీక్, ఏఈలు, బీసీ అసోసియేషన్ నాయకులు, పలువురు పెద్దలు పాల్గొని సామల సత్యనారాయణకు శుభాకాంక్షలు తెలియజేశారు. నూతనంగా చేపట్టిన లైజన్ ఆఫీసర్ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ బీసీ సంఘం అభివృద్ధికి, బీసీ వర్గాల సంక్షేమానికి విశేష కృషి చేయాలని ఈ సందర్భంగా పలువురు ఆకాంక్షించారు.

హెచ్ సీ ఏ వన్డే లీగ్‌లో మెరిసిన మంథని యువ క్రికెటర్ ఖాజా మజహరుద్దీన్

చురకలు ప్రతినిధి మంథని,అక్టోబర్ 30 : హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ)ఆధ్వర్యంలో జరుగుతున్న వన్డే లీగ్‌లో మంథనికి చెందిన యువ క్రికెటర్ ఖాజా మజహరుద్దీన్ అదరగొట్టాడు. మారేడ్‌పల్లి జట్టుతో జరిగిన మ్యాచ్‌లో ఎలిగెంట్ జట్టు తరఫున బరిలోకి దిగిన ఖాజా మజహరుద్దీన్ తన 10 ఓవర్ల కోటాలో ఒక మెయిడిన్‌తో 48 పరుగులు మాత్రమే ఇచ్చి కీలకమైన 5 వికెట్లు పడగొట్టాడు. తన పదునైన బౌలింగ్‌తో ప్రత్యర్థి బ్యాటర్లను కట్టడి చేశాడు. తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ మైనారిటీ విభాగం రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ జమీల్ అహ్మద్ తనయుడైన ఖాజా మజహరుద్దీన్, భారత జట్టు వైస్ కెప్టెన్ తిలక్ వర్మకు చిన్నప్పటి నుంచి కోచింగ్ ఇస్తున్న ప్రముఖ కోచ్ సలాం బయాష్ వద్ద శిక్షణ పొందుతున్నాడు. ఈ సందర్భంగా ఖాజా మజహరుద్దీన్ మాట్లాడుతూ "మంథనికి మంచి పేరు తీసుకురావడమే నా లక్ష్యం. నా కలలను నిజం చేసుకోవడానికి హైదరాబాద్‌లో ఉంటూ కష్టపడుతున్నాను. నా సొంతూరైన మంథనికి మంచి గుర్తింపు తీసుకురావాలని కోరుకుంటున్నాను" అని తెలిపాడు. ఐదు వికెట్ల ఘనత సాధించిన ఖాజాపై మంథని ప్రాంత ప్రజలు,క్రీడాభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షిస్తున్నారు.

గట్టెపల్లి భూమయ్యకు నివాళులర్పించిన మాజీ జెడ్పిటిసి సభ్యులు

చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట అక్టోబర్ 30 : ఎల్లారెడ్డిపేట మండలం వెంకటాపూర్ గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ గట్టెపల్లి భూమయ్య అనారోగ్యంతో ఇటీవల మృతిచెందారు. ఈ విషయం తెలుసుకుని ఎల్లారెడ్డిపేట మాజీ జెడ్పిటిసి సభ్యులు వడ్నాల నరసయ్య ఏఎంసి వైస్ చైర్మన్ నంది కిషన్, సీనియర్ జర్నలిస్ట్ కాయితి బాలు,డాక్టర్ వనం ఎల్లయ్య కలిసి భూమయ్య చిత్రపటానికి నివాళులు అర్పించి,వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించారు.

పరామర్శించిన బిజెపి జిల్లా అధ్యక్షుడు

చురకలు (పెద్దపల్లి జిల్లా ప్రతినిధి)కమాన్‌పూర్ అక్టోబర్ 30 : బిజెపి జిల్లా అధ్యక్షులు కర్ర సంజీవరెడ్డి బిజెపి మండల ఉపాధ్యక్షుడు కొమ్ము శ్రీనివాస్‌ని పరామర్శించడం జరిగింది.గత పది రోజుల కిందట బిజెపి మండలఉపాధ్యక్షుడు కొమ్ము శ్రీనివాస్ తమ్ముడు కొమ్ము సతీష్ హైదరాబాద్ లో గుండె నొప్పితో మరణించడం జరిగింది.అతన్ని పరామర్శించడానికి బిజెపి పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కర్ర సంజీవరెడ్డి సంతాపం తెలియజేయడం జరిగింది. ఆయన వెంట కొయ్యడ సతీష్, మత్స్యగిరి రాము,ఇరువురాళ్ల పోచం,జంగేపల్లి అజయ్ మల్లారపు అరుణ్ వడ్లకొండ తిరుపతి జంగిపల్లి పెద్ద శ్రీనివాస్ బర్ల సదయ్య తదితరులున్నారు.

ఏసీపీ సార్ల రాజుకు పితృవియోగం

చురకలు విలేఖరి వీణవంక అక్టోబర్ 30 : కరీంనగర్ జిల్లా వీణవంక మండల పరిధిలోని కోర్కల్ గ్రామానికి చెందిన, హైదరాబాద్ సెంట్రల్ క్రైమ్ స్టేషన్ (సీసీఎస్) డిటెక్టివ్ డిపార్ట్మెంట్‌లో అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ (ఏసీపీ)గా విధులు నిర్వహిస్తున్న సార్ల రాజు తండ్రి పోచయ్య (వయస్సు) శుక్రవారం కన్నుమూశారు.గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న పోచయ్య హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చేరి చికిత్స పొందుతున్నారు. ఈ క్రమంలో ఆయన ఆరోగ్య పరిస్థితి విషమించడంతో శుక్రవారం తుదిశ్వాస విడిచారు. పోచయ్య మృతి వార్త తెలియడంతో స్వగ్రామమైన కోర్కల్‌లో విషాదఛాయలు అలముకున్నాయి. ఆయన మృతి పట్ల గ్రామస్థులు, ప్రజాప్రతినిధులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ ఏసీపీ సార్ల రాజు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి, సంతాపం తెలియజేశారు.

దమ్మక్కపేట స్మశాన వాటిక ప్రహరీ గోడ నిర్మాణానికి భూమిపూజ

చురకలు ప్రతినిధి హుజూరాబాద్, అక్టోబర్ 30 : హుజురాబాద్ పట్టణంలోని 9వ వార్డు దమ్మక్కపేటలో స్మశాన వాటికకు నూతనంగా ప్రహరీ గోడ నిర్మించేందుకు మున్సిపల్ చైర్‌పర్సన్ శ్రీమతి రొంటాల సుహాసిని మనోజ్ రావు శుక్రవారం భూమిపూజ నిర్వహించారు. కొబ్బరికాయ కొట్టి నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా స్మశాన వాటికకు కాంపౌండ్ వాల్ నిర్మాణం పూర్తయితే పరిసరాల భద్రతతో పాటు స్మశాన వాటికకు అవసరమైన మౌలిక సదుపాయాలు మెరుగుపడనున్నాయి. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు సమ్మయ్య, సునీత బాబు, తాళ్లపెల్లి రమేష్, వెన్నెల నవీన్, మొగిలి, మహమ్మద్ ఖలీద్, పుణ్య బాబు, భాస్కర్, స్వరూప తిరుపతి, వార్డు ప్రజలు, కాంట్రాక్టర్ తదితరులు పాల్గొన్నారు.

స్వెటర్ల వ్యాపారులకు అండగా నిలిచిన కార్పొరేటర్

-ఉన్ని దుస్తుల విక్రయాలకు మేయర్, కమిషనర్‌లతో మాట్లాడి అనుమతి ఇప్పించిన కార్పొరేటర్ టింకు

కరీంనగర్ అక్టోబర్ 30 : చలికాలంలో తెలంగాణ అమరవీరుల స్తూపం పక్కన, పాత మున్సిపల్ గెస్ట్ హౌజ్ వద్ద, ఐదిసిని గోదను ఆనుకొని స్వెటర్లు, టోపీలు, బ్లాంకెట్లు అమ్ముకునే చిన్న తరహా వ్యాపారులకు 37వ డివిజన్ కార్పొరేటర్ కెపిపి చంద్ర (టింకు) అండగా నిలిచారు.37, 38వ డివిజన్లకు చెందిన జాకీర్ ఖాన్‌తో పాటు పలువురు రిటైల్ ఉన్ని దుస్తుల వ్యాపారులు తమకు క్రయవిక్రయాలు చేసుకునేందుకు అనుమతి ఇప్పించాలని కార్పొరేటర్ టింకును అభ్యర్థించారు. వ్యాపారులలో అధిక శాతం మంది తమ డివిజన్ల వారే కావడంతో స్పందించిన ఆయన, వెంటనే మేయర్ కొలగాని శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్‌లతో మాట్లాడారు. చలికాలం ముగిసేంత వరకు వ్యాపారులు పాత మున్సిపల్ గెస్ట్ హౌస్ వద్ద ఎప్పటిలాగే వ్యాపారం చేసుకునేందుకు వెసులుబాటు కల్పించాలని విన్నవించారు. కార్పొరేటర్ అభ్యర్థనకు సానుకూలంగా స్పందించిన అధికారులు మున్సిపల్ శాఖ ద్వారా వ్యాపారాలకు అనుమతి మంజూరు చేశారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ టింకు మాట్లాడుతూ.. మున్సిపల్ శాఖ నుండి తాము కష్టపడి అనుమతి ఇప్పిస్తే, కొందరు ఎంఐఎం నాయకులు సోషల్ మీడియా వేదికగా తామే ఈ అనుమతులు ఇప్పించామని డబ్బా కొట్టుకోవడం సరికాదన్నారు. ఎంఐఎం నేతలకు, కార్పొరేటర్లకు అబద్ధాలు చెప్పడం అలవాటుగా మారిందని విమర్శించారు. డివిజన్ ప్రజల సంక్షేమం, శ్రేయస్సు కోసం తాను అహర్నిశలు కృషి చేస్తున్నానని, ప్రజలు ఎల్లప్పుడూ అభివృద్ధి వైపే నిలుస్తారు తప్ప అసత్య ప్రచారాలను నమ్మరని ఎంఐఎం నాయకులకు హితవు పలికారు. మేయర్, కమిషనర్ కలిసిన వారిలో బిజెపి మైనార్టీ మోర్చా రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి ఎండీ ముజీబ్ , పో ఆష్రన్ సభ్యులు బల్వీర్ సింగ్ , పలువురు మైనార్టీ నేతలు ఉన్నారు.

అనారోగ్యంతో రైతు అన్నం సమ్మిరెడ్డి మృతి

-మొలంగూరులో విషాదం

చురకలు ప్రతినిధి హుజూరాబాద్ అక్టోబర్ 30 : అనారోగ్యంతో రైతు మృతి చెందిన సంఘటన శంకరపట్నం మండలం మొలంగూరు లో శుక్రవారం విషాదం నింపింది. గ్రామానికి చెందిన దివంగత అన్నం పెద్దిరెడ్డి కుమారుడు సమ్మిరెడ్డి (65) గత కొద్ది కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం కన్నుమూశారు. కాగా ఆయన మృతితో గ్రామంలో విషాదం నెలకొంది. పలువురు ఆయన మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. సమ్మిరెడ్డి మృతికి సంతాపాన్ని కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలిపారు. సమ్మిరెడ్డికి కుమారుడు అన్నం లక్ష్మారెడ్డి, కుమార్తెలు లావణ్య, నూతన సోదరి కోరెం స్వరూప, సోదరుడు రామ్ రెడ్డి ఉన్నారు. కొత్తగట్టుకు చెందిన సీనియర్ పాత్రికేయుడు కోరెం సుధాకర్ రెడ్డి కి మృతి చెందిన సమ్మిరెడ్డి స్వయాన బావమరిది. ఇది తమ కుటుంబానికి తీరనిలోటని ఒక మంచి వ్యక్తిని కోల్పోయామని కోరెం సుధాకర్ రెడ్డి అన్నారు. సమ్మిరెడ్డి మృతితో కుటుంబ సభ్యులు రోధించిన తీరు పదవని కంటతడి పెట్టించింది.

పలువురి సంతాపం

మొలంగూరు గ్రామానికి చెందిన రైతు అన్నం సమ్మి రెడ్డి మృతి పట్ల మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, మాజీ జెడ్పిటిసి ప్రొద్దుటూరు సంజీవరెడ్డి, కాంగ్రెస్ నాయకుడు శ్రీనివాస్ గౌడ్, సింగిల్ విండో అధ్యక్షుడు మహేష్, మాజీ సర్పంచ్ రాయిని శంకరయ్య, మాజీ సర్పంచ్ దండు సాయిలు, చింతలపల్లి మాజీ సర్పంచ్ సంజీవరెడ్డి, పి భాస్కర్ రెడ్డి, సంపత్, న్యాయవాది శ్రీనివాస్, శ్రీనివాస్ (వైన్స్) తదితరులు సంతాపాన్ని కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలిపారు.

క్షేత్ర సందర్శన సమాజంపై అవగాహన కల్పిస్తుంది

-ఆల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ వి. నరేందర్ రెడ్డి

-పట్టుపురుగుల పెంపకం కేంద్రాన్ని సందర్శించిన ఆల్ఫోర్స్ విద్యార్థులు

చురకలు ప్రతినిధి హుజూరాబాద్ అక్టోబర్ 30 : విద్యార్థులకు పుస్తక పరిజ్ఞానంతో పాటు క్షేత్రస్థాయిలో ప్రత్యక్ష అనుభవాన్ని అందించేందుకు విజ్ఞాన పర్యటనలు ఎంతగానో దోహదపడతాయని ఆల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ వి. నరేందర్ రెడ్డి అన్నారు. హుజూరాబాద్ పట్టణంలోని ఆల్ఫోర్స్ జీనియస్ పాఠశాల విద్యార్థులు క్షేత్ర సందర్శనలో భాగంగా తుమ్మనపల్లి గ్రామంలోని పట్టుపురుగుల పెంపకం కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తరగతి గదుల్లో నేర్చుకున్న అంశాలను క్షేత్రస్థాయిలో ప్రత్యక్షంగా పరిశీలించడం ద్వారా విద్యార్థుల్లో మరింత అవగాహన పెరుగుతుందని తెలిపారు. ఇలాంటి పర్యటనలు విద్యార్థుల్లో పరిశీలనా శక్తి, జిజ్ఞాస, ఆచరణాత్మక పరిజ్ఞానాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. పర్యటనలో భాగంగా విద్యార్థులు మల్బరీ సాగు,పట్టుపురుగుల పెంపకం విధానం,వాటి జీవన చక్రం,గుడ్ల నుంచి పురుగులుగా ఎదిగే దశలు, గూళ్ల తయారీ,వాటి నుంచి పట్టుదారాన్ని సేకరించే ప్రక్రియను ఆసక్తిగా పరిశీలించారు.పట్టు ఉత్పత్తికి రైతులు అనుసరించే పద్ధతులు, తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రైతు బొక్కల వేణుగోపాల్ పట్టుపురుగుల పెంపకంలోని వివిధ దశలను విద్యార్థులకు క్షేత్రస్థాయిలో వివరించారు. పురుగుల పెంపకానికి అనుకూలమైన వాతావరణం, వాటికి అందించే ఆహారం, సంరక్షణ, గూళ్ల తయారీ నుంచి పట్టుదారం ఉత్పత్తి వరకు జరిగే ప్రక్రియలను వివరించారు. పట్టు పరిశ్రమ ద్వారా రైతులకు లభించే ఉపాధి అవకాశాలు, వ్యవసాయ అనుబంధ రంగంగా సెరికల్చర్ ప్రాధాన్యతను తెలియ జేశారు. విద్యార్థులు తమ సందేహాలను అడిగి తెలుసు కుంటూ పట్టు పరిశ్రమపై ప్రత్యక్ష అవగాహన పొందారు. రైతులు పడుతున్న శ్రమ, వ్యవసాయ అనుబంధ రంగాల ప్రాముఖ్యతను తెలుసు కున్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్,వైస్ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య కార్మికుల రక్షణకు ప్రత్యేక చర్యలు

-ధర్మపురి మున్సిపల్ చైర్ పర్సన్ నాగలక్ష్మి

చురకలు విలేకరి, ధర్మపురి, అక్టోబర్ 30: ధర్మపురి పట్టణంలోని పురపాలక సంఘం కార్యాలయంలో పనిచేస్తున్న సిబ్బంది రక్షణ కోసం ప్రత్యేక చర్యలు తీసుకుంటామని మున్సిపల్ చైర్ పర్సన్ వేముల నాగలక్ష్మి తెలిపారు. శుక్రవారం పట్టణంలో పనిచేస్తున్న 53మంది పారిశుద్ధ్య కార్మికుల భద్రత కోసం సేఫ్టీ హెల్మెట్లు, ఎన్95 మాస్కులు, ఆప్రాన్లు, సేఫ్టీ షూస్, బ్యాగులు మరియు యూనిఫార్మ్‌లను మున్సిపల్ చైర్‌పర్సన్ వేముల నాగలక్ష్మి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ వేముల నాగలక్ష్మి మాట్లాడుతూ పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో పారిశుద్ధ్య కార్మికుల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. ప్రజల ఆరోగ్యం, పట్టణ పరిశుభ్రత కోసం పారిశుద్ధ్య కార్మికులు ప్రతిరోజూ నిరంతరం శ్రమిస్తున్నారని పేర్కొన్నారు. విధి నిర్వహణలో కార్మికుల ఆరోగ్యం, భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలనే ఉద్దేశంతో మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో ఈ రక్షణ పరికరాలు, దుస్తులను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. పారిశుద్ధ్య కార్మికులు తగిన రక్షణ పరికరాలను వినియోగిస్తూ సురక్షితంగా విధులు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మామిళ్ల శ్రీనివాస్, మేనేజర్ బాలే గంగాధర్ , శానిటరీ ఇన్స్పెక్టర్ చిట్యాల గంగాధర్ , మున్సిపల్ సిబ్బంది, కౌన్సిలర్లు జంజీరికని సువర్ణ, కొమురెల్లి పవన్ కుమార్, చుక్క సంధ్య, కో ఆప్షన్ సభ్యులు షౌకత్, గరిగె అరుణ, పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

ప్రజలకు సేవ చేయడమే లయన్స్ క్లబ్ ప్రధాన లక్ష్యం

చురకలు విలేకరి, రాయికల్, అక్టోబర్ 30 : ప్రజలకు సేవ చేయడమే లయన్స్ క్లబ్ ప్రధాన లక్ష్యం అని లయన్స్ క్లబ్ అధ్యక్షులు వాసం ప్రసాద్ అన్నారు. శుక్రవారం రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామపంచాయతీ లో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కరీంనగర్ రేకుర్తి కంటి హాస్పిటల్ వైద్యులచే ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఉచిత కంటి వైద్య శిబిరంలో 138 మందికి కంటి పరీక్షలు చేయగా 56మందిని ఆపరేషన్ కోసం గుర్తించి రేకుర్తి కంటి హాస్పిటల్ కు వైద్యుతో సహా తరలి వెళ్లారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. లయన్స్ క్లబ్ సుమారు 3649 మందికి కంటి ఆపరేషన్లతో పాటుగా మరెన్నో సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టారని తెలిపారు. ఉచిత వైద్య సేవలు అందించేందుకు భవిష్యత్తులోనూ మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నీరటి శ్రీనివాస్, లయన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి కనపర్తి శ్రీనివాస్, కోశాధికారి సుధవేణి మురళి, మాజీ జడ్ సి లు మోర హన్మాండ్లు, మ్యాకల రమేష్, టెక్నీషియన్ ప్రభాకర్, క్లబ్ సభ్యులు కొమ్ముల ఆదిరెడ్డి, మచ్చ శేఖర్, దాసరి గంగాధర్, కొత్తపెల్లి రంజిత్, బొడగం అంజిరెడ్డి, సత్యనారాయణ, ఆడెపు రాంప్రసాద్, అశోక్, గ్రామీణ వైద్యులు శ్రీనివాస్, రొట్టె శ్రీధర్, మహేష్, విడిసి చైర్మన్ వెల్మల ప్రతాప్ రెడ్డి, సాయిరెడ్డి, సామల్ల వేణు, కార్యదర్శి రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

కరీంనగర్ టూ టౌన్ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం

-రికార్డులు, లాకప్, పరిసరాలను పరిశీలించిన సీపీ

చురకలు క్రైమ్ ప్రతినిధి, కరీంనగర్, అక్టోబర్ 30 : కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం శుక్రవారం కరీంనగర్ టూ టౌన్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో భాగంగా పోలీస్ స్టేషన్‌లోని జనరల్ డైరీ, ఎఫ్ఐఆర్ కాపీలు, పెండింగ్ కేసులు, రౌడీ షీటర్ల రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణ, రిసెప్షన్ కౌంటర్, లాకప్ రూమ్‌లను పరిశీలించి అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా సీపీ గౌష్ ఆలం మాట్లాడుతూ.. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని, బాధితుల సమస్యలను శ్రద్ధగా విని వారికి త్వరితగతిన న్యాయం చేకూర్చాలని సిబ్బందిని ఆదేశించారు. శాంతిభద్రతల పరిరక్షణలో ఎలాంటి అలసత్వం వహించరాదని, పట్టణ పరిధిలో నిరంతరం పెట్రోలింగ్ మరియు నిఘా ఉంచాలని స్పష్టం చేశారు. నేరాల నియంత్రణకు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా పనిచేయాలని దిశానిర్దేశం చేశారు. ఈ తనిఖీ కార్యక్రమంలో ఏసీపీ వెంకటస్వామి, టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ (సీఐ) సృజన్ రెడ్డితో పాటు పోలీస్ స్టేషన్ ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

ఎంజేపీ బాలికల పాఠశాలను సందర్శించిన మున్సిపల్ చైర్‌పర్సన్

-విద్యార్థుల సమస్యలు, వసతులపై ఆరా మెరుగైన సౌకర్యాలు కల్పిస్తామని హామీ

చురకలు ప్రతినిధి హుజురాబాద్ అక్టోబర్ 30 : హుజురాబాద్ పట్టణంలోని కేఎస్ క్యాంపులో ఉన్న మహాత్మ జ్యోతిబాపూలే వెనుకబడిన తరగతుల బాలికల గురుకుల పాఠశాలను స్థానిక మున్సిపల్ చైర్‌పర్సన్ రొంటాల సుహాసిని మనోజ్ రావు శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో నేరుగా మాట్లాడారు. విద్యా సదుపాయాలు, భోజన వసతులు, పాఠశాలలో ఎదురవుతున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలను పరిశీలించిన ఆమె, పాఠశాలలో ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించడంతో పాటు అవసరమైన మౌలిక సదుపాయాల ఏర్పాటుకు తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు సునీత బాబు, తాళ్లపెల్లి రమేష్, వెన్నెల నవీన్, మొగిలి, మహమ్మద్ ఖలీద్, పుణ్య బాబు, భాస్కర్, స్వరూప తిరుపతి, కో-ఆప్షన్ సభ్యుడు జమదగ్ని, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సుజిత్ రావును కలిసిన జగ్గసాగర్ సర్పంచ్

చురకలు విలేకరి, మెట్‌పల్లి రూరల్, అక్టోబర్ 30 : గ్రామభివృధికై తమ వంతు సహకారం అందించాలని మండలం లోని జగ్గసాగర్ సర్పంచ్ పుల్ల సాయి గౌడ్ శుక్రవారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు సుజిత్ రావును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ మేరకు గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించడంతో పాటు మౌలిక వసతుల కల్పన, అభివృద్ధి పనులకు సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. ప్రజల అవసరాలు, అభివృద్ధి ఆకాంక్షలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. గ్రామ అభివృద్ధికి తమ వంతు సహకారం అందించాలని కోరగా, సుజిత్ రావు సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. గ్రామ అభివృద్ధికి అవసరమైన సహకారం అందించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు.

ఉచిత స్టడీ మెటీరియల్ పంపిణీ

-జువ్వాడి నర్సింగరావు

చురకలు ప్రతినిధి కోరుట్ల అక్టోబర్ 30 : కోరుట్ల నియోజకవర్గంలోని మెట్‌పల్లి పట్టణంలో ఎస్సై, కానిస్టేబుల్ ఉద్యోగాలకు సిద్ధమవుతున్న నిరుద్యోగ యువతకు రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్, కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి జువ్వాడి నర్సింగరావు శుక్రవారం ఉచితంగా స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుద్యోగ యువత పోటీ పరీక్షల్లో విజయం సాధించి ప్రభుత్వ ఉద్యోగాలు సాధించాలనే లక్ష్యంతో పట్టుదలతో చదవాలని సూచించారు. యువతకు అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు తాము ఎల్లప్పుడూ ముందుంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మెట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు మహమ్మద్ రైస్, మున్సిపల్ చైర్‌పర్సన్ మైలారపు లింబాద్రి, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ గౌడ్, కౌన్సిలర్లు బత్తుల నరేష్, పందిరి రమేష్, అజయ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ముఖీమ్, జగిత్యాల జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బర్ల సూరి తదితర ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

అధికారిక కార్యక్రమంలో ప్రోటోకాల్ రగడ

-ఎమ్మెల్యే సమక్షంలోనే వివాదం

చురకలు ప్రతినిధి, జగిత్యాల, అక్టోబర్ 30 : జగిత్యాల పట్టణంలో ప్రభుత్వ అధికారిక కార్యక్రమంలో ప్రోటోకాల్ వివాదం కలకలం రేపింది. సాక్షాత్తు ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ సమక్షంలోనే ఈ వివాదం చోటుచేసుకోవడం చర్చనీయాంశమైంది. పట్టణంలో రూ.75 లక్షల వ్యయంతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే భూమిపూజ చేసిన అనంతరం షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. 46వ వార్డుకు సంబంధించిన చెక్కుల పంపిణీలో ప్రోటోకాల్ వివాదం తలెత్తింది. 46వ వార్డులో స్వతంత్ర అభ్యర్థిగా గెలిచిన కౌన్సిలర్ అనీస్ ఖతేజా చేతుల మీదుగా చెక్కులు పంపిణీ చేయాల్సి ఉండగా, గత ఎన్నికల్లో ఓడిపోయిన సిరాజోద్దీన్ మన్సూర్‌తో చెక్కులు పంపిణీ చేయించడంపై అభ్యంతరం వ్యక్తమైంది. ప్రోటోకాల్ ప్రకారం సంబంధిత ప్రజాప్రతినిధితోనే చెక్కులు పంపిణీ చేయాలని ఎమ్మార్వో సూచించినా పట్టించుకోలేదన్న ఆరోపణలు వినిపించాయి. దీంతో ఎమ్మెల్యే సమక్షంలోనే కౌన్సిలర్, మాజీ కౌన్సిలర్ మధ్య వాగ్వాదం జరిగింది. ప్రభుత్వ కార్యక్రమాల్లో ప్రోటోకాల్ పాటించాల్సిన బాధ్యత అధికారులపై ఉన్నా పాటించకపోవడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

ప్రభుత్వాసుపత్రిలో ప్రసవాల సంఖ్య పెంచాలి

-విద్య,వైద్యానికి అధిక ప్రాధాన్యం
మౌలిక వసతులు కల్పిస్తాం
-జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్

చురకలు విలేకరి, రాయికల్, అక్టోబర్ 30 : ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాల సంఖ్య పెంచాలని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు. శుక్రవారం రాయికల్ ప్రభుత్వ ఆసుపత్రిలో హాస్పిటల్ అభివృద్ధి కమిటీ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే హాజరయ్యారు.ఆస్పత్రిలో ప్రజలకు అందించిన వైద్య సేవల వివరాలను, అందిస్తున్న వైద్య సేవలను,హాస్పిటల్ లో కావలసిన మౌలిక వసతుల వివరాలను సూపరిండెంట్ డాక్టర్ శశికాంత్ రెడ్డి సమావేశంలో వివరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూపేద మధ్యతరగతి ప్రజలకు నాణ్యమైన వైద్యమందించడానికి ప్రభుత్వం కృషి చేస్తుందని జిల్లా కేంద్రం లో మెడికల్ కాలేజి,సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ఏర్పాటు తో నాణ్యమైన వైద్య సేవలు అందుతున్నాయన్నారు. వృత్తిపరంగా డాక్టర్ నైనా నేను జగిత్యాల నియోజకవర్గం ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడానికి తన వంతుగా కృషి చేస్తానని తెలిపారు. ఒపి,ఐపి సేవలు బాగున్నాయని సాధారణ ప్రసవాల కోసం వైద్యులు కృషి చేయాలని సిబ్బందికి సూచించారు.హాస్పిటల్‌కు వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సిబ్బందికి సూచించారు.సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా సమస్యను ప్రభుత్వానికి,వైద్య ఆరోగ్య శాఖకు గురించి సమస్య పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.అనంతరం హాస్పిటల్ లోని వార్డులను పరిశీలించి రోగులతో మాట్లాడి వైద్య సేవలు,వసతులు అడిగి తెలుసుకున్నారు.ఆసుపత్రిలో వసతులకు అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని నిధులు మంజూరు కు కృషి చేస్తామని అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి విద్య, వైద్యానికి అధిక ప్రాధాన్యం ఇస్తున్నారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కమిషనర్ మనోహర్ గౌడ్,తహసిల్దార్ నాగార్జున,కౌన్సిలర్ తోపారపు స్రవంతి సురేష్,వైద్యులు డాక్టర్ రామకృష్ణ,శు దక్షణ,శ్రీకాంత్,రజిత,సుధ,రాజ్ కుమార్,అఖిల,సింధూజ,లయన్స్ క్లబ్ అధ్యక్షులు వాసం ప్రసాద్, హనుమాన్ ఆలయ చైర్మన్ దాసరి గంగాధర్, నాయకులు కోల శ్రీనివాస్,తలారి రాజేష్,స్పందన సాగర్ రావు,మచ్చ శేఖర్,మున్ను, గుర్రం మహేందర్ గౌడ్,వైద్య సిబ్బంది నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రాజన్న జోనల్ స్థాయి క్రికెట్ పోటీల్లో రన్నరప్‌గా నిలిచిన సిరిసిల్ల పోలీస్ జట్టు

-క్రీడాకారులను అభినందించిన జిల్లా ఎస్పీ

చురకలు ప్రతినిధి,ఎల్లారెడ్డి పేట ఆక్టోబర్ 30 : కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో గత రెండు రోజులుగా నిర్వహించిన రాజన్న జోనల్ స్థాయి క్రికెట్ పోటీల్లో సిరిసిల్ల పోలీస్ క్రికెట్ జట్టు ద్వితీయస్థానంలో నిలిచింది.గురువారం నిర్వహించిన ఫైనల్ మ్యాచ్‌లో ఆర్ఐ ఆధ్వర్యంలో బరిలోకి దిగిన సిరిసిల్ల జట్టు అద్భుతమైన ఆటతీరును కనబరిచి రన్నరప్‌గా నిలిచింది.ఈ సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయం లో జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే జట్టు సభ్యులను అభినందించారు.క్రీడలు పోలీస్ సిబ్బందిలో శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ, సమిష్టి కృషి, జట్టు స్ఫూర్తిని పెంపొందిస్తాయని పేర్కొన్నారు.ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులో జరిగే రాష్ట్ర స్థాయి క్రీడా పోటీల్లో మరింత ప్రతిభ కనబరిచి జిల్లా పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో ఆర్.ఐలు మధుకర్, సురేష్,రమేష్,ఆర్.ఎస్.ఐ దిలీప్, శ్రీని వాస్,క్రికెట్‌జట్టు సభ్యులు పాల్గొన్నారు.

రాజకీయాలకు అతీతంగా మున్నూరు కాపుల ఐక్యతే లక్ష్యం

-ప్రతి ఒక్కరూ సభ్యత్వ నమోదు చేసుకోవాలి
-తెలంగాణ మున్నూరు కాపు సంఘం (పటేల్స్) వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కొండ దేవయ్య పటేల్

చురకలు ప్రతినిధి, జగిత్యాల, అక్టోబర్ 30 : రాజకీయ పార్టీలకు అతీతంగా మున్నూరు కాపులందరినీ ఒకే వేదికపైకి తీసుకొచ్చి, సామాజికం గా సంఘటిత శక్తిగా తీర్చిదిద్దడమే తమ ప్రధాన లక్ష్యమని తెలంగాణ మున్నూరు కాపు సంఘం (పటేల్స్) వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కొండ దేవయ్య పటేల్ అన్నారు. రాష్ట్రంలో మున్నూరు కాపుల వాస్తవ జనాభాపై స్పష్టమైన గణాంకాలు సాధించడంతోపాటు, కులబాంధవు లందరి వివరాలను సమగ్రంగా సేకరించేందుకు సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టినట్లు వెల్లడించారు. శుక్రవారం జగిత్యాల ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.మున్నూరు కాపులు వివిధ రాజకీయ పార్టీల్లో కొనసాగు తున్నప్పటికీ,సామాజిక ప్రయోజనాలు, కుల అభివృద్ధి విషయానికి వచ్చేసరికి పార్టీలకు అతీతంగా ఐక్యంగా ఉండాల ని కొండ దేవయ్య పటేల్ పిలుపు నిచ్చారు. రాజకీయ ప్రయోజనాల కంటే సామాజిక అభివృద్ధికే ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.గత రెండు దశాబ్దాలుగా మున్నూరు కాపుల సంఘటిత శక్తిని పెంపొందించేందుకు కృషి చేస్తున్నానని,ఉమ్మడి పది జిల్లాల నుంచి ప్రస్తుత 33జిల్లాల వరకు సంఘాల ఏర్పాటు,నాయకత్వ నిర్మాణంలో భాగస్వామ్యం వహించినట్లు వివరించారు. రాష్ట్రంలో మున్నూరు కాపుల జనాభాకు సంబంధించి వివిధ సర్వేల్లో భిన్నమైన గణాంకాలు వెల్లడవు తుండటంపై ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.తమ అంచనా ప్రకారం తెలంగాణలో మున్నూరు కాపుల జనాభా సుమారు 51 లక్షలు ఉండగా,గతంలో నిర్వహించిన కుటుంబ సమగ్ర సర్వేలో 28 లక్షలుగా నమోదైందన్నారు. అయితే తాజా కులగణనలో కేవలం 13 లక్షలుగా చూపించారని, దీంతో వాస్తవ జనాభా లెక్కలకు, నమోదైన గణాంకాలకు మధ్య భారీ వ్యత్యాసం ఉందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ప్రతి కుటుంబం సభ్యత్వ నమోదు చేసుకోవడం ద్వారా సమగ్ర జనాభా వివరాలు సేకరించేందుకు సహకరించాలని కోరారు.మున్నూరు కాపుల సామాజిక, ఆర్థిక అభివృద్ధి కోసం ప్రత్యేక కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయడంతోపాటు, దానికి తగినన్ని నిధులు విడుదల చేయాలని ప్రభుత్వాలను కోరుతున్నట్లు తెలిపారు. కేవలం కార్పొరేషన్ ఏర్పాటు చేయడమే కాకుండా, కులబాంధవుల అభ్యున్నతికి అవసరమైన ఆర్థిక సహకారం అందించాలని అన్నారు.విద్య, ఉద్యోగాలు, రాజకీయ ప్రాతినిధ్యం, ఆర్థిక రంగాల్లో మున్నూరు కాపులు మరింత అభివృద్ధి సాధించాలంటే ప్రభుత్వాల నుంచి తగిన ప్రోత్సాహం అవసరమని పేర్కొన్నారు. తెలంగాణ తోపాటు దేశవిదేశాల్లో నివసిస్తున్న మున్నూరు కాపులందరూ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.పుట్టిన బిడ్డ నుంచి వృద్ధుల వరకు ప్రతి ఒక్కరి వివరాలను డిజిటల్ వెబ్‌సైట్ ద్వారా నమోదు చేసేలా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ప్రతి కుటుంబం కేవలం పది నిమిషాల సమయం కేటాయించి కుటుంబ సభ్యులందరి వివరాలను నమోదు చేయాలని కోరారు. దీనివల్ల సంఘం వద్ద మున్నూరు కాపుల సమగ్ర సమాచారంతో కూడిన డేటాబేస్ అందుబాటులోకి వస్తుందని వివరించారు. గతంలో వేములవాడలో మున్నూరు కాపు సత్రం నిర్మాణంతో పాటు వివిధ జిల్లాల్లో సంఘాల ఏర్పాటుకు కృషి చేసినట్లు గుర్తుచేశారు. భవిష్యత్తులోనూ కులబాంధవుల సమస్యల పరిష్కారం, సామాజిక హక్కుల సాధన కోసం తనవంతు కృషి కొనసాగిస్తానన్నారు. సభ్యత్వ నమోదు ద్వారా సంఘటిత శక్తిని పెంపొందించుకుని, రాబోయే రోజుల్లో అన్ని రంగాల్లో సముచిత గుర్తింపు, హక్కులు సాధించేందుకు ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. అనంతరం మున్నూరు కాపు సంఘం సభ్యత్వ నమోదు పోస్టర్‌ను, వెబ్‌సైట్‌ను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో తెలంగాణ మున్నూరు కాపు సంఘం (పటేల్స్) జిల్లా రైతు సంఘం అధ్యక్షుడు మరాటి సత్తన్న, పట్టణ అధ్యక్షుడు చిట్ల రవీందర్, ఉపాధ్యక్షుడు పుప్పాల రాజేష్, వేములవాడ సత్రం డైరెక్టర్, రాష్ట్ర మీడియా సెక్రటరీ వంగల రమేష్, సంయుక్త కార్యదర్శులు జక్కుల లింగారెడ్డి, దొనకంటి గంగాధర్, జర్నలిస్ట్ ఫోరం రాష్ట్ర కార్యదర్శి పాము సత్యం, జిల్లా జనరల్ సెక్రటరీ ఎర్రం చందన్ కుమార్, రాష్ట్ర కార్యదర్శి భారతపు లింగారెడ్డి, సిరిపురం రాజేశం, హనుమాన్ మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు అయ్యోరి సుధాకర్, రాష్ట్ర కార్యదర్శి కొలగాని శ్రీనివాస్, వర్తక సంఘం జనరల్ సెక్రటరీ జంగిలి రవి, సీనియర్ జర్నలిస్ట్ తోట హనుమంత్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

పౌర హక్కుల పరిరక్షణే ప్రజాస్వామ్యానికి పునాది

-తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర కార్యదర్శి తునికి సమ్మయ్య

చురకలు ప్రతినిధి హుజురాబాద్ అక్టోబర్ 30 : భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి కల్పించిన ప్రాథమిక హక్కులను పరిరక్షించడం ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర కార్యదర్శి తునికి సమ్మయ్య అన్నారు. శుక్రవారం ఆయన స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. పౌర హక్కుల ఉల్లంఘన జరిగినప్పుడు ప్రజలంతా ఐక్యంగా నిలబడి ప్రశ్నించాలని పిలుపునిచ్చారు. రాజ్యాంగం ప్రతి పౌరుడికి సమానత్వం, స్వేచ్ఛ, న్యాయం, గౌరవంతో జీవించే హక్కులను కల్పించిందని, దీనిపై ప్రజల్లో సరైన అవగాహన లేకపోవడం, పలుచోట్ల హక్కుల ఉల్లంఘనలు చోటుచేసుకోవడం ఆందోళన కలిగిస్తోందన్నారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 14 సమానత్వపు హక్కును, ఆర్టికల్ 15 వివక్ష నిషేధాన్ని, ఆర్టికల్ 17 అంటరానితనం నిర్మూలనను, ఆర్టికల్ 19 భావప్రకటనా స్వేచ్ఛను, ఆర్టికల్ 21 జీవించే హక్కు, వ్యక్తిగత స్వేచ్ఛను కల్పిస్తున్నాయని వివరించారు. కులం, మతం, ప్రాంతం, భాష, లింగం వంటి వివక్షలకు తావులేకుండా ప్రతి ఒక్కరికీ సమాన హక్కులు దక్కాలని పేర్కొన్నారు. ప్రజా సమస్యలపై ఫిర్యాదులు అందినప్పటికీ కొందరు అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం, బాధితులకు సకాలంలో న్యాయం అందించకపోవడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమన్నారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులపై అధికారులు తక్షణమే స్పందించి నిర్ణీత సమయంలో పరిష్కరించాలని సూచించారు. విధుల్లో నిర్లక్ష్యం, బాధ్యతారాహిత్యం ప్రదర్శించే అధికారులపై విచారణ జరిపి, తప్పిదాలు నిర్ధారణైతే చట్టాలు, సర్వీస్ నిబంధనల ప్రకారం క్రమశిక్షణా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అణగారిన వర్గాలు, మహిళలు, కార్మికులు, పేదలు, సామాజికంగా వెనుకబడిన వర్గాలకు రాజ్యాంగబద్ధమైన న్యాయం, రక్షణ కల్పించాలని అన్నారు. ప్రజల ఫిర్యాదులపై నిర్లక్ష్యం వహించే అధికారులపై ఉన్నతాధికారులు విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని, బాధితులకు సకాలంలో న్యాయం అందించాలని అన్నారు.ఈ సమావేశంలో మండల అధ్యక్షుడు గిన్నారపు ప్రవీణ్, డివిజన్ అధ్యక్షుడు బత్తుల తిరుపతి, కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షుడు కొత్తూరి జీవన్, వేల్పుల విజయ్ తదితరులు పాల్గొన్నారు.